కథ

# నర్తకి

- డి.వి.రమణి



“తధిత్ తకధిం తోం... తాం తధిత్ తకధిమితోం... తత్‌తత్ ధిగి.. ధిగి.. తత్‌తత్ ధిగి.. ధిగి.. తత్‌తత్ ధిగి దిగితోం” కాలికి గజ్జెకట్టుకుని.. ఘెంగు ఘెంగున స్టెప్స్ వేస్తూ... పూర్తిగా లీనమై నాట్యం చెయ్యటం... ఇంకా కళ్ళముందునుంచి చెదరలేదు.. ఇప్పుడే పెళ్ళి.. వద్దు.. అంటున్నా.. పెళ్ళి చేశారు... పెద్దలు అందరూ అన్నీ వివరాలు సేకరించి.. చర్చించుకుని... జాతకాలు.. అన్ని.. కలిశాక.. సంబంధం ఖాయం చేశారు. మంచి సంప్రదాయమైన కుటుంబం... అతను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, చూడచక్కని రూపం.. ఐదెంకల జీతం... అతన్ని చూశాక.. సుందర్ పేరుకు తగ్గ సుందరమైన రూపం.. సమ్మోహనంగా వుండటంతో కారణం దొరకలేదు.. నో.. అనటానికి. అతనూ ఎంతో ఇష్టపడ్డాడు.. పెళ్ళి అనుకున్న, పదిహేను రోజులకల్లా పెళ్ళయిపోయింది. వాళ్ళకి ఇతనొక్కడే కొడుకు. ఇద్దరూ డాక్టర్లే...

...అమ్మ నాన్న చాలా సంబరపడ్డారు. సహజమేగా! చక్కటి సంబంధం అంటూ బంధువులంతా ఒకటే పొగడ్తల తోటి ముంచేశారు. అంతా నా అదృష్టాన్ని కొనియాడిన వాళ్ళే... తప్ప ఒక్కరూ అతనూ అదృష్టవంతుడే కల్యాణి లాంటి మంచి అమ్మాయి దొరకటం అని.. అనలేదు.. ఘనంగా పెళ్ళిచేశారు. చీర, సారెలతో ఆడంబరంగా అత్త గారింటికి పంపారు... యధావిధిగా ఏలోటు చెయ్యలేదు.. అమ్మ హౌస్ వైఫే.. నాన్న డిగ్రీ కాలేజ్‌లో లెక్చరర్.. నా తర్వాత నాకు తమ్ముడున్నాడు, వాడింకా చిన్నవాడు. చదువుకుంటున్నాడు. నాట్యం అన్నది నా ఊపిరి అని నాకు నన్ను మానేయమనే వరకు తెలీలేదు. పుట్టింట్లో ఎవరూ దేనికి నాకు 'నో' అనలేదు. ఏదనుకున్నా జరిగిపోయేది.. డిజప్పాయింట్ మెంట్ అంటే ఏమిటో తెలీలేదు. డిగ్రీ పూర్తవకుండా ఫైనల్ ఇయర్‌లోనే పెళ్ళయిపోయింది. కాలేజ్‌లో నాకు స్పెషల్ పర్మిషన్ వచ్చింది. ఫైనల్ ఎగ్జామ్స్ వచ్చి రాస్తే చాలునని! పరీక్షలు రాసేవరకు తనకి సందేహం కూడా రాలేదు. నాట్యం మానేయమంటారని! చూస్తుండగా ఓ సంవత్సరం నాట్యం చెయ్యకుండానే గడిచిపోయింది. చిన్నగా ధైర్యం చేసి శ్రీవారిని అడిగాను 'నాట్యం' కంటిన్యూ చేస్తానని..

“నో” అని ఓ గావుకేకపెట్టారు. తెల్లటి ఆయన మొహం గీసిన కందలా ఎర్రగా ఐపోయింది.

“ఎందుకు నో అంటున్నారు???” విస్తుపోతూ అడిగాను...

“ఎందుకా!? అసలెలా అడుగుతున్నావ్? కళారాధనకి సంగీతం నేర్చుకుని వుండాల్సింది, నాట్యం చిన్నపిల్లలు చేస్తుంటే ముద్దుగా వుంటుంది,

బాగుంటుంది.. పెద్దవాళ్ళు కాదు..'' చాలా నెమ్మదిగా నైనా దృఢంగా చెప్పారు.

''అదేమిటి? శోభానాయుడు, పద్మజారావ్ రాధారెడ్డి.. ఇలా ఎంతమంది లేరు? నాట్యం తప్పు కాదే!?'' ఇంకా సందేహం తీరక అన్నాను.

''నా భార్య పదిమంది ముందు గెంతులేస్తూ నాట్యం చెయ్యటం నాకు నచ్చదు.. చూసే వాళ్ళు నీ నాట్యాన్నికాదు.. నీ శరీరంలో.. వున్న అందాలు ఎలా కదులుతున్నాయో.. అని కామంతో చూస్తారు..'' కోపంగానే అన్నారు.

''అది చేసే వాళ్ళ దృష్టిలోపం తప్పు.. నాట్యంది కాదు..'' పట్టువదలని విక్రమార్కునిలా అన్నాను..

''ఇన్ని మాటలనవసరం.. నాకిష్టం లేదు.. అంతే ఇంక ఆ విషయం వదిలేయ్.. ఇంకెప్పుడూ ఈ ప్రస్తావన కూడా తేవద్దు...'' కచ్చితంగా చెప్పారు..

పెళ్ళయ్యాక మొదటిసారిగా నాకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి గుండె గొంతులోకి వచ్చినట్లయింది. చప్పున లోపలికి గదిలో కెళ్ళిపోయాను.. మంచం మీద వాలిపోయి.. వెక్కి వెక్కి ఏడవ సాగాను.. నిజమా? ఇదికలా!? ఇంక నేను జన్మలో నాట్యం చెయ్యలేను.. గజ్జె కట్టలేను.. పది సంవత్సరాలుగా నేర్చుకున్న కూచిపూడికి, భరత నాట్యానికి నువ్వులు నీళ్ళు వదిలేయాలా? దుఃఖం ఆపుతున్న కొద్దీ ఎక్కువై తెరలు తెరలుగా నన్ను ముంచేస్తోంది.. ఏడ్చి.. ఏడ్చి సొమ్మసిల్లినట్టు పడుకుండి పోయాను..

డిగ్రీ మొదటి సంవత్సరం ఆలిండియా టూర్‌కి వెళ్ళాలని మా మాస్టర్ గారు రమ్మంటే ఇంకా ఫర్‌పెక్షన్ రాలేదని తనే వెళ్లలేదు.. ఇంకా ముందు యు.యస్ వెళ్ళలేదు అవకాశాలు వచ్చినా పరిపూర్ణత కోసం వదులుకుంది. అలాంటిది పూర్తిగా నాట్యాన్నే వదిలేయాలి.. అని తలుచుకుంటేనే గుండె కోతగా వుంది.

వంటామె వంటచేసి వెళ్ళి పోయింది.. పనివాళ్ళు పన్లయిపోయి వెళ్ళిపోయారు. నా పని దగ్గరుండి వారిచేత పనులు చేయించటమే. 10 గంటల కల్లా ఇల్లు ఖాళీ అయిపోతుంది... ఒక్కదాన్నే, లంకంత ఇల్లు, అన్ని గదులూ రోజూ డస్టింగ్ చేయించాలి. పెరడు శుభ్రం చేయించాలి. ఇల్లంతా డెట్టాల్ నీళ్ళతో మాత్రమే తుడిపించాలి. నెలకి పెద్దడెట్టాల్ బాటిల్స్ మూడుకావాలి. ఏ గదిలోకెళ్ళినా హాస్పటల్ ఫీలింగ్ మొదట్లో ఎక్కువగానే వుండేది. మధ్యాహ్నం కేసులేం లేకపోతే అత్తయ్య వస్తారు. మామయ్య సాయంత్రం క్లబ్ కెళ్ళి టెన్నిస్ ఆడుకుని వస్తారు..

...ఇంక సుందర్.. ఆఫీసుపని ఇంటికి తెచ్చుకుని లాప్‌టాప్ ఒళ్ళో పెట్టుకుని, చెవులకి హెడ్ ఫోన్స్ పెట్టుకుని పాటలు వింటూ పని చేసుకుంటూ వుంటారు. ఇంక నాకు పనీలేదు ఖాళీ లేదు. ఎలా? నా సమస్య అసలు సమస్యగా ఎవ్వరికీ అనిపించక పోవటం.. నా దౌర్భాగ్యం ఇందు లోంచి.. ఎలా బయట పడటం?

పనివాళ్ళు వెళ్ళిపోయాక తలుపు వేసి.. లోపలికి నా గదిలో కొచ్చి మంచం మీద కూచుని ఆలోచిస్తున్నాను... ఎలా? ఈ సమస్యకి పరిష్కారం ఏమిటన్నట్లు? ఏం చెయ్యాలి? ఎవర్ని సలహా అడగాలి? అమ్మ నాన్న విని చేతులెత్తేశారు.. 'నీ లైఫ్ నీ ఇష్టం.. మీ ఆయనిష్టం..' అంటూ..!

కాలింగ్ బెల్ విని తలుపు తీశాను. అత్తయ్య, అత్తయ్యతో ఇంకెవరోకూడా వున్నారు.. లోపలకి ఆహ్వానించి పక్కకి తప్పుకున్నాను.. వాళ్ళేదో కేసు గురించి మాట్లాడుకుంటూ వస్తున్నారు. నన్ను చూస్తూనే.. ఆమె ''నువ్వు కల్యాణివి కదూ?'' అని అడిగారు.. అవునన్నాను..

''భారతిగారూ! ఈ అమ్మాయా? మీకోడలు! పెళ్ళికి రాని కారణంగా నాకు తెలీలేదు.. ఎంత బాగా నాట్యం చేస్తుందో అలా.. కళ్ళప్పగించి చూడబుద్దేస్తుంది, ఇంత మంచి కళాకారిణి మీ ఇంటికి కోడలుగా రావటం మీ అదృష్టం సుమా!''

మా అత్తగారు చిరునవ్వుతో నన్ను చూస్తున్నారు.. ఆమె వర్ణించి వర్ణించి చెప్తున్నారు నన్నెక్కడ చూసింది! అత్తయ్యగారు చాలా మితభాషి అంతగా కూచుని కబుర్లు చెప్పటం.. అస్సలు చూడలేదు. డైనింగ్ టేబుల్ దగ్గరా ఒకటి అరా.. తప్ప అంత మాటలు వుండవ్.. దీనికి పూర్తిగా విరుద్ధం మా పుట్టింట్లో బాబయ్యలు, నాన్న, అమ్మ సరదాగా కబుర్లన్నీ భోజనాల సమయంలోనే చెప్పుకుంటారు. మొదట్లో వీళ్ళ తరహానే అంత అని తెలీక మధన పడేదాన్ని.. ఏదో మిస్ అవుతున్న ఫీలింగ్ అదేమిటో అర్థం కాలేదు. నేను నిశ్శబ్దాన్ని భరించలేను. అల్లరి చేస్తూ క్రిందికి దూకే జలపాతంలా సెలయేరు లాంటి నాకు.. ఈ నీరవ నిశ్శబ్దం భయం కలిగించేది. క్రమంగా నేను మాటలు మర్చిపోయాను. సినిమా కెడదామా! అని అడిగితే మూడు గంటలు.. కూచోవటం బోర్ అనేవారు.. ఫ్రెండ్స్ ఇళ్ళకి రాకపోకలు, గెట్ టు గెదర్‌లు కూడా అంతంత మాత్రమే.. ఏమిటి? అని అడిగితే స్టైల్‌గా 'ఇ యామ్ నాట్ అ సోషలైట్' అన్నారు. పాత ఫ్రెండ్స్ అరుదు.. లెక్కగా కొన్ని మాటలే మాట్లాడే వాళ్ళకి ఫ్రెండ్స్ అవటం కష్టం.. ఇలా


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్స్: 040-23747777 , 9391999999



FREE online Registration &
Free search
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

| | |
|---|---|
| అమీర్‌పేట | నెల్లూరు |
| కూకట్‌పల్లి | తిరుపతి |
| దిల్‌షుఖ్‌నగర్ | కర్నూలు |
| విజయవాడ | (చెన్నయ్) టి.నగర్ |
| గుంటూరు | బెంగుళూర్ |
| తెనాలి | సేలం |
| విశాఖపట్నం | మధురై |
| రాజమండ్రి | వెల్లూరు |
| కాకినాడ | తిరుచి |
| ఖమ్మం | పాండిచ్చేరి |
| ఒంగోలు | ఈరోడ్ |
| | అనంతపూర్ |

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.


వుంది.. నా పరిస్థితి అయోమయంగా!

ఇంకా ఈ రోజు పనులు కాలేదు.. కాలింగ్ బెల్ మోగింది 'ఈ టైమ్‌లో ఎవరబ్బా?' అనుకుంటూ తలుపుతీశాను. అత్తయ్యగారు.

''ఏమిటండీ? త్వరగా వచ్చేశారు? ఒంట్లో బాగుందా?'' అని అడిగాను..

తలతిప్పుతూ ''కల్యాణీ! ఓ కప్పు స్ట్రాంగ్ కాఫీ పంపించు.. నువ్వు రా! నీతో మాట్లాడాలి..'' అన్నారామె..

కాఫీ పంపించి, ఓ అరగంట పోయాక అత్తయ్య గదిలో కెళ్ళి ''ఎందుకత్తయ్యా! రమ్మన్నారు?'' వినయంగా అడిగాను.

''కూచో'' అన్నారు. నావైపు అలా చూస్తూ వున్నారు.. నేనేమీ అనకుండా తలొంచుకుని బుద్ధిగా కూచున్నాను.

''కల్యాణీ! ఆర్‌యు.. హాపీ?'' అని అడిగారు.. నిజానికి ఈ ప్రశ్న ఎప్పుడో అడగవలసింది.. జవాబేం చెప్పాలో నాకు తోచలేదు. తలూపాను. సగం యస్ అని సగం... నో అనే అర్థం స్ఫురించేలా..

''ఇన్నాళ్ళు నిన్నేమీ అడగలేదు, కానీ గమనించాను.. మునుపటి ఉత్సాహం లేదు.. ఎందుకని?'' నిశితంగా గమనిస్తూ అన్నారామె.

చల్లగాలికి వర్షించే మేఘంలా.. ఆ కాస్త చల్లటి

మాటకి కళ్ళ నీళ్ళు దూక్కుంటూ కురవటం మొదలు పెట్టాయి..

ఆమె లేచి నా వద్దకొచ్చి కళ్ళుతుడిచి ''ఏడవకమ్మా? మీ కాలేజ్ ప్రిన్స్‌పాల్ క్లినిక్‌కి వచ్చారు. నీ గురించి చెప్పారు. మీ కాలేజ్‌లోనే డాన్స్ నేర్పిస్తావా? అని అడిగి జాబ్ ఆఫర్ చేశారు..'' అన్నారు.

ఆ క్షణంలో ఆమె నా కంటికి వరాలిచ్చే దేవతలా కనిపించింది.. ఆమెని చుట్టేసి వెక్కి వెక్కి ఏడ్చాను.. ''ఐ యాం సారీ కళ్యానీ! నా కేసుల్లో నేను బిజీగా వుండి పోయాను. మీ విషయం మీరు చూసుకుంటార్లే అని వదిలేశాను..'' అన్నారు తల నిమురుతూ..



''ఆయనికి ఇష్టం లేదుట.. డాన్స్ చెయ్యటం ప్రోగ్రాంలు ఇవ్వడంలాంటివి.. చాలా గట్టిగా చెప్పారు..'' అన్నాను వెక్కిళ్ళమధ్య..

''ఏడ్చాడు.. వాడి బొంద.. నేను మాట్లాడుతాన్లే.. వాడేం అనడు'' అన్నారు. ఓదార్పుగా.

ఇన్నాళ్ళు నా గుండెల మీద నేను మోస్తున్న పర్వతమంత బరువు తీసేసినట్లయింది.. నేనూ నా జీవితంలో నా కిష్టమైన పనులు చెయ్యగలను. అనుకోగానే చాలా ధైర్యం వచ్చింది.

''వెళ్ళి మీ మేడంని కలువు..'' అన్నారు.

''ఆఁ అత్తయ్యా! ఇప్పుడే వెళ్తాను..'' అని.. బయటకొచ్చి త్వరత్వరగా తయారైపోయి ఆటోలో వుమెన్స్ కాలేజ్ కొచ్చాను. కాలేజ్‌లో అడుగు పెట్టగానే ప్రాణం లేచి వచ్చింది.. ప్రిన్స్‌పాల్ మేడంతో సహా స్టాఫ్ అంతా చక్కగా పలకరించారు. మర్నాటి నుంచే చేరమన్నారు. ఇంత మంచి అవకాశం నా కొస్తుందనుకోలేదు. సంవత్సరంగా నేను పడ్డ క్షోభ నాకే తెల్సు ఇప్పటికీ ఆయనతో చెప్పలేదే అని.. ఏమంటారోనని పీకుతోంది.. కాలేజ్ నుంచి అమ్మ వాళ్ళింటికెళ్లాను. అమ్మ విషయం విని చాలా సంతోషించింది కానీ.. ''చూస్కో అమ్మా! మీ ఆయనతో గొడవలు రాకుండా!'' తన వంతు సలహా బాధ్యతగా ఇచ్చింది.. నాన్నలేరు.. కొంతసేపుండి మా ఇంటికొచ్చాను. హాల్లోనే వున్నారు సుందర్.. మొహంలో కోపం.. నన్ను చూస్తూనే మొహం తిప్పుకున్నాడు .. అంటే! విషయం విన్నారన్న మాట! చిత్రంగా నాకు భయం వెయ్యలేదు. ఈ సారి ఎదురు తిరగాలి అని నిశ్చయించుకున్నాను. ఏం చేస్తారో చూద్దాం.. నాకు సపోర్ట్‌గా అత్తయ్యగారున్నారు అని నాకు నేను చెప్పుకుని లోపలకొచ్చాను.

నా వెనకే గదిలోకొచ్చారు... నన్నొక్క నెట్టు నెట్టేసరికి ధబ్బున మంచంమీద పడిపోయాను.

''నేను చెప్పాను కదా! ఈ డాన్స్‌లు నాకు గిట్టవ్ అని..'' కళ్ళెర్ర చేస్తూ అన్నారు.

మామూలు లెక్కలో ఆ చూపుకి వణికేదాన్ని, ఎదిరించాలని వుంది, ధైర్యం చాలట్లేదు.

''అమ్మ దగ్గర ఏడ్చి సాధించుకున్నావా? ఈ కుళ్ళు తెలివి బాగానే వుంది.. అమ్మ నెదిరించలేనని నీ ధైర్యం..'' అన్నారు.

''అయినా.. మీకు తీరికెక్కడుంది? నా విషయాలు గమనించేందుకు? మీ రంతా తెలివైన వాళ్ళు, నేను ఆఫ్ట్రాల్ ఓ గ్రాడ్యుయేట్‌ని ఏ డాక్టర్నో ఇంజనీర్నో మీకు తగ్గ అమ్మాయిని చేసుకుని వుండాల్సింది.. ఏదీ షేర్ చేసుకోరు... ఏ విషయాలు నాకు చెప్పరు.. నేను పనివాళ్ళని చూసుకుందుకు, ఇల్లు కనిపెట్టి వుండడానికే! అంతకుమించి నా స్థానం ఏమిటో చెప్పగలరా?'' రోషంగా అన్నాను.

''.....'' నా వైపు చూసే చూపులో తిరస్కారం

''మీ ఫ్రెండ్స్‌తో మీరంత నవ్వుతూ మాట్లాడతారే! ఏం నాకుండదా? నన్ను కలుపుకుంటారా? ఓ నవ్వు వుండదు ఓ సరదా వుండదు.. ఓ ముచ్చటుండదు.. ఓ బొమ్మలా ఇంట్లో వస్తువులా నా అస్థిత్వాన్నే మర్చిపోయాను.

''అయితే ఏమంటావ్?'' ఆయనలో కోపమే..

''అనేందుకేముంది? పదేళ్ళు దీక్షగా ఓ తపస్సులా నేర్చుకున్న నాట్యాన్ని వదిలేయలేను. మీకు నచ్చకపోతే ప్రోగ్రాంలకి రాకండీ! చూడకండీ.. నేను వెళ్ళి ఉద్యోగంలో చేరతాను, ప్రోగ్రాంలు ఇస్తాను. నేను ఒక నర్తకిని అని చెప్పుకోవటం నాకు గర్వం. అది తప్పుకాదు అని మీకు అనిపించిన రోజున నాతో మాట్లాడండీ.. లేకపోతే ఇలాగే వుండండి..''

''ఏం నీకంత కష్టంగా వుందా? ఇక్కడ'' మాములుగానే అడిగాడు.

''కష్టంగాలేదు.. ఆ లెక్కన సుఖంగానూ లేదు.. ఎప్పుడైనా కొన్ని గంటలు కబుర్లు చెప్పుకుంటే అది మానేస్తే.. మిస్డ్ ఫీలింగ్ ఎలా వుంటుందో తెలుస్తుంది. ఒకర్నొకరు విడిచి పెట్టకుండా అన్యోన్యంగా వుంటే వుండలేని స్థితి ఎలా వుంటుందో తెలుస్తుంది.. అవేమీ లేవు.. సో.. కొత్తగా మిస్ ఐ.. ఫీల్ అయ్యేదేం లేదు. ఈ ఇన్‌సిపిడ్ రొటీన్ నుంచి నాకు కొంత మార్పు నాట్యంలో సేద తీర్చే ఆనందం వుంది..'' అన్నాను..

నేనేనా.. ఇన్ని మాటలనగలిగింది? అని ఆశ్చర్య పోతూ..

టేబుల్ పైన బుక్స్ నేలమీదకి విసిరేసి విసవిస నడుచుకుంటూ గదిలోంచి వెళ్ళిపోయారు. నాకు చెప్పలేనంత ఆనందంగా వుంది... నాలోపలి నేను– నా నర్తకిని బ్రతికించుకోగలిగినందుకు.. ఆ అవకాశం నాకిచ్చిన అత్తయ్యగార్కి.. మా ప్రిన్స్‌పాల్ మేడంకి మనసారా కృతజ్ఞతలు చెప్పుకున్నాను.

*


చిరునామా:
డి.వి.రమణి
C/o. వి. అశోక్‌కుమార్
503, సాయిమిత్ర ఆర్కేడ్,
ఎస్.బి.ఐ. ఆఫీసర్స్ కాలని,
మూసారమ్ బాగ్, హైదరాబాద్.